దసరా దూకుడుకు గాంధీ జయంతి కళ్లెం 8లో..



అంబరం.. దసరా సంబరం

- వాడవాడలా అమ్మవారి విగ్రహాలు
- నేటితో దేవీ శరన్నవరాత్రి మహోత్సవాల ముగింపు
- ఈ ఏడాది 11 రోజులు నవరాత్రులు
- ఉత్సవ విగ్రహాల ఊరేగింపునకు సన్నాహాలు
- మార్కెట్లో అమ్మకాల సందడి...

నరసరావుపేట, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో దసరా సంబరాలు అంబరాన్నంటాయి. అమ్మవారి విగ్రహాలు వాడవాడ లా ఏర్పాటు చేసి, సామూహికం గా దేవీ శరన్నవరాత్రి మహో త్సవాలు నిర్వహించారు. సాధార ణంగా తొమ్మిది రోజుల పాటు శరన్నవరాత్రి మహోత్సవాలు నిర్వహిస్తారు. ఈ ఏడాది శాస్త్రం ప్రకారం 11 రోజుల పాటు శరన్న వరాత్రి మహోత్సవాలను వేద పండితుల సూచనల మేరకు నిర్వహిస్తు న్నారు. గురువారం విజయదశమి సందర్భంగా ఆల యాలు రంగురంగుల విద్యుద్దీపా లతో దేదీప్యమానంగా వెలుగొం దుతున్నాయి.



అమ్మవారి ఉత్సవ విగ్రహాలను పురవీధుల్లో ఊరేగించేందుకు నిర్వాహ కులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.

మహిషాసుర మర్దినిగా..

నరసరావుపేటలోని దేవాలయాలకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవార్లను దర్శించుకొన్నారు. ప్ర త్యేక పూజల్లో పాల్గొన్నారు. పాతూ రులోని గంగా పార్వతి సమేత భీమలింగేశ్వరస్వామి దేవాలయంలో బుధవారం పార్వతిదేవి, శృం గేరి శంకర మఠంలో శారదాదేవి, సత్తెనపల్లి రోడ్డులోని వాసవి కన్యకాపరమేశ్వరి, అమరావతిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం బాలచాముండికా సమేత అమరేశ్వరస్వామి ఆలయాల్లో అమ్మవార్లు మహిషాసురమర్దిని అలంకరణలో బుధవారం



నరసరావుపేట శ్రీ శృంగేరి శంకర మఠం దేవాలయంలో శారదా దేవి అమ్మవారికి చండీ అలంకారం

పూజలందుకున్నారు. విజయదశమి సందర్భంగా తెలంగాణ సరిహద్దు ప్రాంతాల్లో బతుకమ్మ పూజలు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

మార్కెట్లో దసరా అమ్మకాల సందడి

మార్కెట్లో రెండు రోజుల ముందు నుంచే దసరా అమ్మకాల సందడి నెల కొంది. దసరా పర్వదినానికి పూలు, పండ్లు కొనుగోలు చేసేందుకు వచ్చిన కొను గోలుదారు ల తో కళకళ లా డుతున్నాయి.

ఆటో డ్రైవర్ల సేవలో..

- రూ.15 వేల లబ్ధికి అర్హులు 13,193 మంది
- జాబితా సచివాలయాల్లో ప్రదర్శన
- 4న విజయవాడలో సీఎం సభకు లబ్ధిదారులు

8లో..

చెత్త సేకరణలో గుంటూరు నంబరు 1

8, 10 స్థానాల్లో బాపట్ల, పల్నాడు • ఐవీఆర్ సర్వేలో వెల్లడి

దసరా దూకుడుకు గాంధీ జయంతి కళ్లెం

- మూత పడిన బార్లు, వైన్లు
- ఉమ్మడి జిల్లాలో రూ 8.75 కోట్ల అమ్మకాలకు గండి

గుంటూరు, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): దసరా పర్వ దినం, మహాత్మా గాంధీ జయంతి పర్వదినాలు ఈ ఏడాది ఒకే రోజు రావడంతో మందుబాబుల గొంతులో వెలక్కాయ పడినట్టయింది. దసరా పండగ అంటేనే ప్రజల్లో ముఖ్యంగా మందుబాబుల్లో ఎంతో ఖుషి నిండుకుంటుంది. అయితే దసరా రోజునే మహాత్మాగాంధీ జయంతి కూడా రావటంతో ఎక్సైజ్‌శాఖ డ్రైడే నిబంధన ప్రకారం వైన్‌లు, బార్‌లలో 1వ తేదీ రాత్రి నుంచి 3వ తేదీ ఉదయం వరకు అమ్మకాలను నిషేధించింది. గాంధీ జయంతి రోజు మాంసాహారంపై కూడా ఆంక్షలు ఉండటంతో మందుతో పాటు, మాంసం కూడా ఉండని పరిస్థితి నెలకొంది.



గుంటూరులో వైన్ షాపుల వద్ద మందుబాబుల కొనుగోళ్ళ కోలాహలం

ముందే కొని దాచుకున్న పలువురు మందుబాబులు

గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది దసరా, గాంధీ జయంతి పండుగలు ఒకేరోజు వచ్చాయి. గతేడాది దసరా రోజు మద్యం అమ్మకాలు గుంటూరు జిల్లాలో రూ. 6 కోట్లు జరగ్గా, పల్నాడు జిల్లాలో రూ. 4.5 కోట్ల అమ్మకాలు జరిగాయి. రెండు జిల్లాల మీద గత ఏడాది రూ. 10.50 కోట్ల అమ్మకాలు జరిగాయి. గురువారం డ్రై డే కావడంతో గుంటూరు, పల్నాడు జిల్లాలో నిబంధన ప్రకారం మొత్తం 393 బార్లు, వైన్లు మూతపడ్డాయి. దాంతో పలువురు మద్యం బాబులు బుధవారం రోజే దసరా పండుగకు అవసరమైన మద్యాన్ని ముందస్తుగా కొనుగోలు చేసి దాచుకున్నారు. కొందరు ముందస్తుగా కొనుగోలు చేసినప్పటికీ చాలా మంది మద్యం బాబులు ముందుగా మేలుకోలేదు. దీంతో ఈ రెండు జిల్లాల్లోనే ఇంచుమించు రూ.8.75 కోట్ల ఆదాయాన్ని ప్రభుత్వం కోల్పోనుంది.

చెత్త సేకరణలో గుంటూరు నంబరు 1

గుంటూరు సిటీ, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో పారి శుధ్యం మెరుగుకు గుంటూరు జిల్లా అధికారులు చేస్తున్న కృషికి గుర్తింపు లభించింది. రాష్ట్ర వ్యాప్తంగా చెత్త సేకరణ అంశం పై నిర్వహించిన ఐవీఆర్ సర్వేలో జిల్లా మొదటి స్థానంలో నిలిచింది. కొన్ని నెలలుగా ఈ సర్వేలో నంబరు వన్ స్థానంలోనే కొనసాగుతున్న గుంటూరు జిల్లా ప్రతిసారి మెరుగైన ఫలితం సాధిస్తోంది. ప్రతి సర్వేలోనూ జిల్లా ప్రజల సంతృప్తి శాతం పెరుగుతోంది. 'మీ ఇంటి నుంచి చెత్త సేకరణ జరుగుతోందా? వారానికి కనీసం రెండు సార్లు ఇంటికి వచ్చి చెత్తను తీసుకెళ్తున్నారా?' అనే రెండు ప్రశ్నలతో ఐవీఆర్ఎస్ (ఇంటరాక్టివ్ వాయిస్ రెస్పాన్స్ సిస్టం)సర్వే నిర్వహిస్తున్నారు. ఆగస్టులో నిర్వహించిన సర్వేలో గుంటూరు జిల్లాలో 75 శాతం సంతృప్తి కనిపించగా, సెప్టెంబరులో 76శాతం నమోదైంది. మిగిలిన జిల్లాలు కేవలం 71 శాతం సంతృప్తికి మాత్రమే పరిమితం అయ్యాయి. 66.9 శాతంతో బాపట్ల జిల్లా 8వ స్థానం దక్కించుకోగా.. 65.5 శాతం సంతృప్తితో పల్నాడు 10వ స్థానంలో నిలిచింది.

ఇది అందరి కృషి ఫలితం : సీఈఓ వీర్ల జ్యోతి బసు



పారిశుధ్య పనులను పర్యవేక్షిస్తున్న జడ్పీ సీఈఓ వీర్ల జ్యోతిబసు

కొన్ని నెలలుగా చెత్త సేకరణ అంశంలో గుంటూరు జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలుస్తోందని జడ్పీ సీఈఓ వీర్ల జ్యోతి బసు తెలిపారు. దానిని కాపాడుకునేందుకు నిరంతరం ప్రయత్నిస్తున్నామన్నారు. పంచాయతీ కార్యదర్శి, పారిశుధ్య కార్మికుల నిరంతరం కృషి వల్లే ఈ విజయం దక్కిందన్నారు. జిల్లా పంచాయతీ అధికారి బీవీ నాగ సాయికుమార్ ప్రతి రోజూ ఒక గ్రామానికి వెళ్లి పారిశుధ్య పనుల పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు.

గల్లంతైన విద్యార్థుల మృతదేహాల వెలికితీత

నకరికల్లు, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): నకరికల్లు మండలం గుండ్లపల్లి గ్రామం శివారు నాగార్జునసాగర్ కుడి కాలువలో సోమవారం గల్లంతైన విద్యార్థులు షేక్ హర్షద్, దారబడి మార్క్ రూఫస్ మృతదేహాలను బుధవారం ఎన్డీఆర్ఎఫ్ బృందాలు వెలికి తీశాయి. డీసీఎల్ పవర్ ప్లాంట్ సమీపంలో విద్యార్థుల మృతదేహాలను బయటకు తీశారు. ఎస్సై కె.సతీష్, తహసీల్దార్ కె.పుల్లారావు పరిస్థితిని సమీక్షించారు. చిలకలూరిపేటకు చెందిన షేక్ హర్షద్, ఈపూరుపాలెం గ్రామానికి చెందిన దారబడి మార్క్ రూఫస్ గుండ్లపల్లిలో వారి స్నేహితుడి ఇంటికి వచ్చి ఈతకు వెళ్లి గల్లంతయ్యారు.

కృష్ణానదికి కొనసాగుతున్న వరద

రేపల్లె, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): కృష్ణానదికి వరద ఉధృతి కొనసాగుతోంది. పోటుకారణంగా కృష్ణానదిలో వరదనీరు సముద్రంలోకి నత్తనడకన సాగుతోంది. భట్టిప్రోలు, రేపల్లె మండలాల్లో కరకట్ట వెంబడి ఉన్న గ్రామాల ప్రజలు పునరావస కేంద్రాల్లోనే కాలం గడుపుతున్నారు. గృహాలు, పంటలు నీటిలోనే నానుతున్నాయి. పునరావస కేంద్రాల్లోని బాధితులను మంత్రి సోదరుడు అనగాని శివప్రసాద్ పరామర్శించారు. మోర్తోట ముక్తేశ్వరస్వామి దేవాలయం మూడోరోజూ వరదనీటిలోనే ఉంది.



పెనుమూడి వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న కృష్ణమ్మ

నిజాంపట్నం హార్బర్‌లో మూడో నంబర్ ప్రమాద హెచ్చరిక

రేపల్లె, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): నిజాంపట్నం హార్బర్‌లో మూడో నంబర్ ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో సముద్రంలో అలల ఉధృతి ఎక్కువగా ఉంటుందని, ఈదురు గాలులతో భారీవర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణశాఖ పేర్కొంది. ఈ నేపథ్యంలో సముద్రంలో వేటకు వెళ్లిన మత్స్యకారులు తక్షణమే ఒడ్డుకు చేరాలని అధికారులు వాకీటాకీల ద్వారా సమాచారం అందించారు. సముద్రతీర ప్రాంతంలోని గ్రామాల్లోని ప్రజలు మత్స్యకారులు వేటకు వెళ్ళవద్దని సూచించారు.



హార్బర్‌లో 3వనెంబర్ ప్రమాద హెచ్చరిక ఎగురవేత

ఘనంగా ముగిసిన చెస్ చాంపియన్‌షిప్

గుంటూరు (విద్య), అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): క్రీడాకారులకు గెలుపు ఒక క్షణికానందమని, ఓటమి ఒక పాఠశాల లాంటిదని విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ లావురత్తయ్య అన్నారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీలో నిర్వహించిన "62వ నేషనల్ చెస్ చాంపియన్‌షిప్ పోటీలు" బుధవారం ముగిశాయి. ఈ సందర్భంగా లావు రత్తయ్య మాట్లాడుతూ క్రీడాకారులు జయపజయాలను అధిగమిస్తూ ముందుకు సాగాలన్నారు. అనంతరం గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. తమిళనాడుకు చెందిన గ్రాండ్ మాస్టర్ ఇనియన్ పా మొదటి స్థానంలో నిలిచి రూ. 6 లక్షల నగదు బహుమతి, మెమెంటో అందుకోగా, కేరళకు చెందిన 15 ఏళ్ల ఇంటర్నేషనల్ మాస్టర్ హెచ్.గౌతమ్ కృష్ణ రెండో స్థానంలో నిలిచి రూ.5 లక్షల నగదు బహుమతి, మెమెంటో అందుకున్నాడు. కార్యక్రమంలో చీఫ్ ఆర్బిటార్ ఆర్.అనంతరామ్, ఆంధ్ర చెస్ అసోసియేషన్ వైస్ చైర్మన్ సీహెచ్ ఏఆర్‌కే వర్మ, ఆలిండియా చెస్ ఫెడరేషన్ జాయింట్ సెక్రటరీ ముయాంటీయా, ఆంధ్ర చెస్ అసోసియేషన్ సెక్రటరీ కే.జగదీష్, ఆంధ్ర చెస్ అసోసియేషన్ చీఫ్ అడ్వైజర్ కేవీవీ శర్మ పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు అందజేస్తున్న డాక్టర్ లావు రత్తయ్య

జూనియర్ వరల్డ్‌కప్ షూటింగ్‌లో ముఖేష్‌కు స్వర్ణ పతకం

గుంటూరు (క్రీడలు), అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): జూనియర్ వరల్డ్‌కప్ షూటింగ్ పోటీలలో గుంటూరుకు చెందిన నేలవల్లి ముఖేష్ స్వర్ణ పతకంతో మెరిశాడు. ఈ నెల 24 నుంచి ఢిల్లీలో ఐఎస్ఎస్ఎఫ్ జూనియర్ వరల్డ్‌కప్ షూటింగ్ పోటీలు జరుగుతున్నాయి. 25 మీటర్ల పిస్టల్ జూనియర్ మెన్ విభాగంలో మంగళవారం తొలి రౌండ్ అయిన ప్రెసిషన్ స్టేజిలో 289/300 స్కోరు సాధించిన ముఖేష్ బుధవారం జరిగిన ర్యాపిడ్ ఫైర్ స్టేజిలో 296/300 స్కోరు సాధించి మొత్తం 585/600 పాయింట్లతో గోల్డ్ మెడల్ గెలుచుకున్నాడు. న్యూట్రల్ అథ్లెట్‌గా ఈ వరల్డ్‌కప్‌లో పోటీ చేసిన రష్యాకు చెందిన అలెగ్జాండర్ కొవలేవ్ 577/600 పాయింట్లతో రజత పతకాన్ని, భారత్‌కు చెందిన సాహిల్ చౌదరి 573/600 పాయింట్లతో కాంస్య పతకాన్ని గెలుపొందారు. ముఖేష్‌కు ఈ జూనియర్ వరల్డ్‌కప్‌లోఇది రెండో పతకం. సోమవారం 25 మీటర్ల రాపిడ్ ఫైర్ పిస్టల్ విభాగంలో అతడు రజత పతకాన్ని గెలుపొందాడు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

- విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.25
- నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	128, 137, 148
చికెన్ విత్ స్కిన్(కిలో)	240.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	250.00

ఆటో డ్రైవర్ల సేవలో..

- రూ.15 వేల లబ్ధికి అర్హులు 13,193 మంది
- జాబితా సచివాలయాల్లో ప్రదర్శన
- 4న విజయవాడ సీఎం సభకు లబ్ధిదారులు

గుంటూరు సిటీ, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): గుంటూరు జిల్లాలో ఆటో డ్రైవర్ల సేవలో పథకం అర్హుల జాబితా సిద్ధమైంది. 13,193 మంది ఆటో డ్రైవర్లు అర్హులుగా అధికారులు తేల్చారు. అలాగే 14,755 మంది అనర్హులను గుర్తించారు. ఆటో డ్రైవర్లను ఆదుకునేందుకు ప్రభుత్వం రూ. 15వేలు ఆర్థిక సాయం అందించనుంది. అర్హుల జాబితా తయారు చేసేందుకు యంత్రాంగం రెండు వారాలుగా తీవ్ర కసరత్తు చేసింది. గత ప్రభుత్వ హయాంలో ఇదే పద్ధతిలో లబ్ధి పొందిన వారి జాబితా పరిశీలించి, కొత్తగా నమోదైన డ్రైవర్లకూ పథకం వర్తించేలా అన్ని ఏర్పాట్లు చేశారు.

పాత, కొత్త కలయిక..జాబితా

గుంటూరు జిల్లాలో మొత్తం 29,510 మంది ఆటో డ్రైవర్లు ఉన్నారు. ఇందులో గత ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకంలో లబ్ధిదారులు 18,132 మంది, కొత్త వారు 11,378 మంది ఉన్నారు. గత లబ్ధిదారుల్లో 8,150, కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారిలో 5,043 మంది అర్హులుగా తేల్చారు. పాత వారిలో 9,982, కొత్త వారిలో 6,335 మంది అనర్హులుగా గుర్తించారు. పాత లబ్ధిదారులతో ఈ-కేవైసీ చేయించారు. అర్హులు, అనర్హుల జాబితాలను అన్ని గ్రామ, వార్డు సచివాలయాల్లో ప్రదర్శించాలని జడ్పీ డిప్యూటీ సీఈఓ చొప్పర కృష్ణ సిబ్బందిని ఆదేశించారు.

సీఎం సభకు లబ్ధిదారులు

- చొప్పర కృష్ణ, డిప్యూటీ సీఈఓ, జడ్పీ



ఆటో డ్రైవర్ సేవలో పథకాన్ని ఈ నెల 4న సీఎం చంద్రబాబు నాయుడు విజయవాడలో ప్రారంభించనున్నారు. జిల్లాకు చెందిన లబ్ధిదారులను ఈ కార్యక్రమానికి తీసుకెళ్లేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం. జిల్లాకు 25 బస్సులు కూడా కేటాయించారు.

పల్నాడు వార్తలు

మాచర్ల ◆ గురజాల ◆ సత్తెనపల్లి ◆ పెదకూరపాడు

కన్నుల పండువగా చండీ కల్యాణం



చండీ కల్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ దంపతులు

అమరావతి, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన బాలచాముండికా సమేత అమరేశ్వరస్వామి ఆలయంలో జరుగుతున్న శ్రీదేవీ శరన్నవరాత్రి మహోత్సవాల్లో మహార్నవమి రోజున స్వామివార్ల చండీ కల్యాణం కన్నుల పండువగా జరిగింది. పూలతో అలంకరించిన ప్రత్యేక మండపంలో మంగళవాయిద్యాలు, వేదపండితుల మంత్రోచ్చారణలతో నిర్వహించిన చండీ కల్యాణంలో ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్, లావణ్య దంపతులు పాల్గొన్నారు. కార్యక్రమంలో దేవస్థాన ఈవో రేఖ, నరుకుళ్లపాడు, మునగోడు పీఏసీఎస్ ఛైర్‌పర్సన్‌లు భాష్యం జగదీష్, నాగోతు నాగార్జున, సామాజిక వైద్య ఆరోగ్య కేంద్రం అభివృద్ధి కమిటీ సభ్యురాలు బి.సౌజన్య, ఆలయ వంశపారంపర్య ధర్మకర్త వాసిరెడ్డి మురళీకృష్ణ ప్రసాద్ తరఫున అమరేశ్వర శర్మ, ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు. గురువారం సాయంత్రం విజయదశమి పర్వదినం పురస్కరించుకుని ఆలయ ప్రాంగణంలో శమీపూజ జరుగుతుంది.

రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి పరుగులు

● టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షుడు ధారునాయక్



పింఛన్లను పంపిణీ చేస్తున్న ధారునాయక్

విజయపురిసౌత్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో సంక్షేమంతోపాటు అభివృద్ధి పరుగులు పెడుతోందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎం ధారునాయక్ అన్నారు. బుధవారం మండలంలోని అచ్చమ్మకుంట, లచ్చంబావి గ్రామాల్లో పింఛన్లను, నూతన స్మార్ట్ రేషన్ కార్డులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ధారునాయక్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయ్యాయని హర్షం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వంలో ప్రజలు ఆనందంగా ఉన్నారన్నారు. పేదల నిత్యావసర ధరలు తగ్గించేందుకే కేంద్ర ప్రభుత్వం నూతనంగా జీఎస్టీ స్లాబ్స్ తీసుకొచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మయ్య, పంచాయతీ సెక్రటరీ కోటేశ్వరరావు, శంకర్‌నాయక్, దేవాల్లనాయక్, రాంసింగ్ తదితరులు పాల్గొన్నారు.

ఊరికి వెళ్లే వారు సమాచారం ఇవ్వాలి : ఎస్ఐ

నకరికల్లు, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి) : గ్రామాల నుంచి ఎవరైనా వేరే ఊరు వెళ్ళేటప్పుడు స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని ఎస్ఐ కే సతీష్ తెలిపారు. పండుగ రోజులకు గాని, ఇతర కార్యక్రమాలకు గాని హాజరయ్యేటప్పుడు చోరీలు జరగకుండా నివారించేందుకు స్థానిక పోలీసుస్టేషన్‌లో సమాచారం ఇవ్వాలన్నారు. ఇలా సమాచారం ఇవ్వటం ద్వారా ప్రత్యేక నిఘా, గస్తీ ఏర్పాటు చేస్తామన్నారు.

రైల్వే స్టేషన్లో గుర్తు తెలియని వృద్ధురాలు మృతి

మాచర్ల రూరల్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): మాచర్ల పట్టణంలో రైల్వే స్టేషన్లో బుధవారం గుర్తు తెలియని 70 సంవత్సరాల వృద్ధురాలు అనారోగ్యంతో మృతి చెందింది. ఆమె గత కొద్ది రోజులుగా రైల్వే స్టేషన్ ప్రాంతంలో భిక్షాటన చేస్తూ జీవిస్తోంది. రైల్వే ఎస్ఐ రమేష్‌బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఒకటో తేదీనే పింఛన్ల పంపిణీ : ఎమ్మెల్యే యరపతినేని



వృద్ధురాలికి పింఛను అందజేస్తున్న ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు

పిడుగురాళ్ల, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒకటో తేదీనే పింఛన్ పంపిణీ చేస్తున్నారని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం పట్టణ కార్యాలయంలో పలు వార్డులకు చెందిన వృద్ధులు, దివ్యాంగులకు పింఛన్ నగదు ఎమ్మెల్యే యరపతినేని అందజేశారు. రాష్ట్రం ఎన్ని ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా ఒకటో తేదీనే పింఛన్ అందజేయడం మన రాష్ట్రంలోనే సాధ్యపడుతుందన్నారు. అనంతరం పలువురు వ్యాపారులు కూటమి నేతలతో కలిసి జీఎస్టీ తగ్గింపుతో ప్రతి కుటుంబానికి కలిగే ప్రయోజనాలను ఎమ్మెల్యే యరపతినేని వివరించి ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పార్టీ నాయకులు సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గించడం వల్ల ప్రతి కుటుంబానికి ఏడాదికి 50 వేల రూపాయలకు పైగా అదనపు ఆదాయం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ కేవీ సుబ్బారావు, కమిషనర్ ఐ శ్రీనివాసులు, పిల్లి చెన్నారావు, పాండురంగ శ్రీను, ఏఎంసీ ఛైర్మన్ తురకా వీరస్వామి, వడ్డవల్లి సర్వేశ్వరరావు, సాంబశివరావు, గండికోట వెంకటేశ్వర్లు, పున్నం సురేష్, ఎల్‌వీఆర్, జొన్నలగడ్డ శ్రీను, మల్లెల ఆదినారాయణ, షేక్ బాబావలి, బొల్లా శ్రీను, మందా డేవిడ్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణాభివృద్ధిలో సహకార సంఘాల పాత్ర కీలకం

● ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ



నకరికల్లులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

నకరికల్లు, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): గ్రామీణాభివృద్ధిలో సహకార సంఘాల పాత్ర ఎంతో కీలకమైనదని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. బుధవారం నకరికల్లు పీఏసీఎస్ ఛైర్మన్‌గా తిరుమలశెట్టి వెంకటరావు ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. నకరికల్లు పీఏసీఎస్ ఛైర్మన్‌గా తిరుమలశెట్టి వెంకటరావుతో, సభ్యులుగా చేపూరి వెంకటేశ్వర్లు (జనసేన), కరాలపాటి వలి(టీడీపీ) సభ్యులతో సీఈవో కోళ్ళపూడి శ్రీనివాసరావు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కన్నా మాట్లాడుతూ రైతులకు మేలు చేకూర్చేది కూటమి ప్రభుత్వమేనని కన్నా అన్నారు. ఒక్కొక్క రైతు కుటుంబానికి కేంద్రసాయంతో కలిపి ఏడాదికి రూ.20వేలు అందిస్తున్నట్టు తెలిపారు. సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ కరపత్రాలను పంచి నకరికల్లులో కన్నా వ్యాపారులతో ప్రదర్శనలు నిర్వహించారు. తొలుత అభయాంజనేయ స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించారు. నకరికల్లులో ఎన్‌టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీలో ఎమ్మెల్యే కన్నా పాల్గొన్నారు.

సహకార సంఘాల అభివృద్ధికి కృషి చేయాలి : మక్కెన

సహకార సంఘాల బలోపేతానికి కొత్తగా నియమితులైన ఛైర్మన్, సభ్యులు కృషి చేయాలని జీడీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు కోరారు. కొత్త కార్యవర్గానికి మక్కెన శుభాకాంక్షలు తెలిపారు. రైతులు సహకార సంఘాల సేవలను వినియోగించుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. కార్యక్రమంలో నూతన కార్యవర్గం నకరికల్లు పీఏసీఎస్ అధ్యక్షుడు తిరుమలశెట్టి వెంకటరావు, సభ్యులు చేకూరి వెంకటేశ్వర్లు, కరాలపాటి వలి, దరువూరి నాగేశ్వరరావు, నాగోతు శౌరయ్య, సాగి శ్రీనివాసరావు, షేక్ అలీ బాషా, జీడీసీసీ బ్యాంక్ మేనేజర్ కోటేశ్వరరావు, వెంకటేశ్వర్లు, రాజు తదితరులు పాల్గొన్నారు.

థర్మల్ విద్యుత్ కేంద్రం నిర్మాణానికి 11 ఎకరాల భూమి సేకరణ

దుర్గి, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): ప్రజలకు విద్యుత్‌చౌర్యం తగ్గించేందుకు ప్రధాన మంత్రి కుసుమ్ పథకం ప్రవేశపెట్టారని, థర్మల్ విద్యుత్ కేంద్రం చేపట్టే పవర్‌ప్లాంట్ నిర్మాణం కోసం దుర్గి మండలంలో 11 ఎకరాల భూమిని సేకరించినట్లు తహసీల్దార్ కరుణకుమార్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ముటుకూరు గ్రామంలో సర్వే నెం.513బిలో 5 ఎకరాలు, కోలగుట్ల గ్రామంలో సర్వే నెం.249బై2లో 3ఎకరాలు, దుర్గిలో సర్వే నెం.472బైపిబైఏలో 3ఎకరాలు మొత్తంగా 11 ఎకరాలను గుర్తించమన్నారు. ఆ భూమిని సర్వే చేసి, బౌండరీలు వేసి నిర్ధారించామన్నారు. ఈ భూమిని ఎవరూ అన్యాక్రాంతం చేయలేదని, ప్రభుత్వం ఆధీనంలోనే ఉందన్నారు. ఇందుకు సంబంధించిన రికార్డులను తయారు చేశామన్నారు. థర్మల్ విద్యుత్ కేంద్రం నిర్మాణానికి న్యూ రెన్యువబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ముందుకొచ్చిందన్నారు. ప్రైవేటు ఏజెన్సీ వైస్ చాన్స్‌లర్ లేక మేనేజింగ్ డైరెక్టర్‌కు ఈ భూమిని తగిన ఆధారాలతో ఒప్పందం చేసుకొని వాపసు చేస్తామని తహసీల్దార్ కరుణకుమార్ అన్నారు.

పల్నాడు ప్రజలకు యరపతినేని దసరా శుభాకాంక్షలు

పిడుగురాళ్ల, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): చెడుపై మంచి ఎప్పుడూ విజయం సాధిస్తుందనేందుకు దసరా, దీపావళి పండుగలే నిదర్శనమని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. గురజాల నియోజకవర్గ ప్రజలు పాడిపంటలతో, వ్యాపార, కార్మిక, రైతు అన్నివర్గాలకు చెందిన వారు సుఖశాంతులతో జీవించాలని యరపతినేని ఆకాంక్షిస్తూ నియోజకవర్గ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు.

ఎమ్మెల్యే ప్రవీణ్ విజయదశమి శుభాకాంక్షలు

పెదకూరపాడు, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి) : పెదకూరపాడు నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ విజయ దశమి శుభాకాంక్షలను తెలిపారు. నియోజకవర్గ ప్రజలందరికి అమ్మవారి కరుణా కటాక్షాలు నిండుగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. దసరా పండుగను అందరూ సుఖ సంతోషాల నడుమ జరుపుకోవాలని ఆయన అమ్మ వారిని కోరుకున్నారు.

బియ్యానికి బదులు నగదు ఇస్తే చర్యలు

● తహసీల్దార్ సురేష్



పట్టణంలోని రేషన్‌షాపును తనిఖీ చేస్తున్న తహసీల్దార్ సురేష్

వినుకొండ టౌన్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం నిర్దేశించిన సమయాల్లో రేషన్ షాపులు తెరచి ఉంచాలని, ఎవరైనా రేషన్‌కు బదులు నగదు అందజేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తహసీల్దార్ సురేష్ తెలిపారు. మండలంలోని వితంరాజుపల్లిలోని రేషన్‌షాపుతో పాటు, పట్టణంలోని షాప్ నెంబర్ 59, 60, 14 షాపులను తహసీల్దార్ ఆకస్మికంగా తనిఖీచేశారు. ఆయనతో పాటు డీటీ మురళి, ఆర్‌ఐ శ్రీహరి, వీఆర్వోలు, సిబ్బంది పాల్గొన్నారు.

గోపువారిపాలెంలో విద్యుత్ స్తంభాల ఏర్పాటు

ఈపూరు, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గోపువారిపాలెంలో బుధవారం విద్యుత్ స్తంభాలను ఏర్పాటుచేశారు. గ్రామంలో పాడైపోయిన స్తంభాల స్థానంలో కొత్త స్తంభాలను ఏర్పాటుచేశారు. టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి రావర్ల జగ్గారావు, ఈపూరు సొసైటీ అధ్యక్షుడు విడపలపాటి హనుమయ్యలతో కలిసి సర్పంచ్ గోనుగుంట్ల శ్రీనివాసరావు స్తంభాల ఏర్పాటుకు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.

జీఎస్టీ సంస్కరణలతో అన్ని వర్గాలకు మేలు

● ఎమ్మెల్యే పుల్లారావు



చిలకలూరిపేటలో సామాజిక పింఛన్లను పంపిణీ చేస్తున్న ప్రత్తిపాటి

నాదెండ్ల అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన జీఎస్టీ - 2 సంస్కరణలతో అన్ని వర్గాలకు మేలు జరుగుతుందని ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు అన్నారు. మండలంలోని సాతులూరులో మంగళవారం నిర్వహించిన జీఎస్టీ ఉత్సవ్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జీఎస్టీ రాయితీపై కొన్న డ్రోన్, ట్రాక్టర్‌ను ప్రారంభించి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు, రైతు కూలీలతో పాటు వినియోగ దారులందరికీ జీఎస్టీ శ్లాబుల కుదింపు ఉపయోగపడుతుందన్నారు. అనంతరం దివంగత కోడెల శివప్రసాదరావు విగ్రహావిష్కరణకు ఆయన శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ షేక్ కరిముల్లా, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జగ్గారావు, సర్పంచ్ ఎం శోభారాణి, సమన్వయకర్త సదాశివరావు, పార్టీ నాయకులు బండారుపల్లి సత్యనారాయణ, కమ్మ శ్రీనివాసరావు, ఎం వీరారెడ్డి, వసంతరావు, గుర్రం నాగ పూర్ణయ్య, ఈదర సాంబయ్య, ఐనవోలు రాధా, గట్టినేని రమేష్, ఏవో శ్రీలత పాల్గొన్నారు.



జీఎస్టీ పోస్టర్లను విడుదల చేసిన ప్రత్తిపాటి

సామాజిక పింఛన్ల పంపిణీ

పట్టణంలోని 28, 29 వార్డులలో, నాదెండ్ల మండలం సాతులూరులో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు బుధవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణ శాఖ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్, నాదెండ్ల మండల టీడీపీ అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరీముల్లా, మునిసిపల్ కమిషనర్ పి. శ్రీహరిబాబు పాల్గొన్నారు.

చిలకలూరిపేటలో జీఎస్టీ ఉత్సవ్

పట్టణంలోని ప్రధాన రహదారి కొట్ల బజార్‌లో బుధవారం జీఎస్టీ ఉత్సవ్ నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పలు దుకాణాలకు వెళ్లి జీఎస్టీ శ్లాబుల తగ్గింపుపై వ్యాపారులతో మాట్లాడారు. జీఎస్టీ వివరాల పోస్టర్లను విడుదల చేశారు. సీఎం చంద్రబాబు జీఎస్టీ సంస్కరణల వల్ల రాష్ట్ర ఖజానాకు జమయ్యే ఆదాయం కంటే ప్రజల సంతోషానికే విలువ ఇచ్చారని, దానిలో భాగంగానే రూ.8వేల కోట్ల ఆదాయాన్ని ప్రజలకే అందించాలని నిర్ణయించారని తెలిపారు. జీఎస్టీ శ్లాబుల కుదింపువల్ల పలు వస్తువుల ధరలు తగ్గాయని మున్సిపల్ కమిషనర్ పి.శ్రీహరిబాబు తెలిపారు.

జీఎస్టీ తగ్గింపుపై ప్రజలకు అవగాహన కల్పించాలి

● కలెక్టర్ కృతికా శుక్లా



యడ్లపాడులో దివ్యాంగుడికి పింఛను అందజేస్తున్న కలెక్టర్ కృతికాశుక్లా

యడ్లపాడు, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్ ద్వారా ప్రజలకు కలిగే ప్రయోజనాలపై పండుగ వాతావరణంలో అవగాహన కల్పించాలని పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన యడ్లపాడులో బుధవారం జరిగిన సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్, ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమాల్లో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీకి చెందిన ఓ వికలాంగుడు సదరం సర్టిఫికెట్ ఉన్నా పింఛను రావడం లేదని పింఛను మంజూరు చేయించాలని కలెక్టర్‌కు విజ్ఞప్తి చేయగా మంజూరుకు హామీ ఇచ్చారు. అదేకాలనీకి చెందిన ఓ మహిళ తనకు సొంత ఇల్లు మంజూరు చేయాలని కోరారు. లూథరన్ ఉన్నత పాఠశాల స్వాధీనం, 22ఏ భూములకు సంబంధించి విలేకరులు అడిగిన ప్రశ్నలకు ఆర్డీవో పరిశీలిస్తున్నారని, నివేదిక అందగానే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఆమె వెంట ఆర్డీవో మధులత, తహసీల్దార్ విజయశ్రీ, ఎంపీడీవో హేమలతాదేవి, స్థానిక టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

జీఎస్టీ తగ్గింపుపై అవగాహన

వినుకొండ, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని ఉప్పరపాలెంలో మండల వ్యవసాయ అధికారి జి.వరలక్ష్మి, వ్యవసాయ విస్తరణ అధికారి ఆరిఫ్ సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ గురించి రైతులకు బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ యంత్ర పరికరాలు ట్రాక్టర్లు, స్పేర్ పార్ట్స్ డ్రిప్, స్ప్రింక్లర్ పైపులు, ఆయిల్ ఇంజన్లు, ఎరువులు పురుగుమందులు, బయోపెస్టిసైడ్స్ అన్నింటికీ జీఎస్టీ తగ్గించినట్లు తెలియజేశారు. రైతులు నల్ల బర్లీ పొగాకు సాగు చేయవద్దని హెచ్చరించారు.

● ఈపూరు: మండలంలోని కొండ్రముట్ల రైతు సేవా కేంద్రంలో బుధవారం సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి రామినేని శ్రీనివాసరావు పాల్గొన్నారు. కార్యక్రమంలో పశువైద్యులు గోపాల్, వ్యవసాయ సహాయకులు షేక్ హుస్సేన్‌వలి, రైతులు పాల్గొన్నారు.

● శావల్యాపురం: వస్తువులపై జీఎస్టీని తగ్గించి పేద కుటుంబాలకు ప్రభుత్వం ఎంతో చేయూతనందించిందని ఇన్‌చార్జి ఎంపీడీవో సుగుణ అన్నారు. సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా బుధవారం శావల్యాపురం సెంటర్‌లో తగ్గించిన జీఎస్టీపై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వీఆర్వో రమాదేవి, వీఏఏ వెంకాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

భూగర్భ జలాలను సంరక్షించాలి

నరసరావుపేట టౌన్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): పల్నాడు జిల్లాలో భూగర్భ జలాలను సంరక్షించడానికి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. బుధవారం నరసరావుపేట పల్నాడు జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లాలో చెరువులు నింపడం, భూగర్భ జలాలు పెంపొందించడం అంశాలపై ఇరిగేషన్, భూగర్భ జలశాఖ, డ్వామా అధికారులతో సమీక్ష జరిగింది. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ గనోరే, డ్వామా పీడీ లింగమూర్తి, మైనర్ ఇరిగేషన్ డీఈ శ్రీనివాస్ పాల్గొన్నారు.



ఆటోలలో తనిఖీ చేస్తున్న ఈపూరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎస్ఐ, సిబ్బంది

మద్యం అమ్మితే చర్యలు

● ఎక్సైజ్ ఎస్ఐ శ్రీనివాసరావు

ఈపూరు, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా గురువారం ఈపూరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని బొల్లాపల్లి, ఈపూరు, రొంపిచర్ల మండలాలలో లైసెన్స్ మద్యం దుకాణాలలో మద్యం విక్రయిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ కే శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం వాహనాలను తనిఖీ చేశారు. అనంతరం మద్యం విక్రయించినా, బహిరంగంగా సేవించినా కేసు నమోదు చేసి తగు చర్యలు తీసుకుంటామన్నారు.

పల్నాడు వార్తలు

◆ నరసరావుపేట ◆ వినుకొండ ◆ చిలకలూరిపేట

దాబాల్లో మద్యం సేవిస్తే కేసులు

● ఎక్సైజ్ ఎస్ఐ వినీల


దాబాలో తనిఖీలు చేస్తున్న ఎక్సైజ్ ఎస్ఐ వినీల

వినుకొండ టౌన్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): వినుకొండ ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని వినుకొండ పట్టణంలో అనధికారిక ఫ్యామిలీ రెస్టారెంట్, దాబాల్లో తనిఖీలు నిర్వహించి బహిరంగంగా మద్యం సేవిస్తున్న పలువురిపై కేసులు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్ వినీల తెలిపారు. సీఐ దేవర శ్రీనివాసరావు ఆదేశాల మేరకు పట్టణం వెలుపల ఉన్న పలు దాబాల్లో గత పది రోజులుగా మద్యం విక్రయాలపై ఉక్కుపాదం మోపుతున్నామన్నారు. మద్యం విక్రయిస్తే షాపు యజమానులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.

రాష్ట్ర ప్రయోజనాల కోసమే ఢిల్లీకి చంద్రబాబు

● చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు


పింఛన్లు పంపిణీ చేస్తున్న ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ

వినుకొండ టౌన్, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): జగన్‌మోహన్‌రెడ్డి ఢిల్లీ వెళ్లేది కేసుల కోసం, తమ్ముడి బెయిల్ కోసమని, చంద్రబాబు నాయుడు ఢిల్లీకి వెళ్లేది రాష్ట్ర ప్రయోజనాల కోసమేనని వినుకొండ ఎమ్మెల్యే, చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. పట్టణంలోని 10వ వార్డు ఏబీఎం కాంపౌండ్‌లో ఎన్‌టీఆర్ భరోసా పింఛన్ కార్యక్రమాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్‌డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ చొరవతో ప్రతినెలా 1వ తేదీన లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుభాష్‌చంద్రబోస్, పట్టణ పార్టీ అధ్యక్షుడు బొంకూరి రోశయ్య, స్థానిక నాయకులు నరసింహారావు, ఎలియాజరు, శ్రీనివాసరావు, ఆదిలక్ష్మి, లింగారామయ్య, జోసఫ్, కౌన్సిలర్లు, నాయకులు, అధికారులు, ఆర్పీలు పాల్గొన్నారు.

బీసీ నేత కుమారుడికి ఉద్యోగాన్ని వైసీపీ అడ్డుకోవటం సరికాదు

రాష్ట్ర నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ మద్దిరాల గంగాధర్


మద్దిరాల గంగాధర్

నరసరావుపేట టౌన్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): వైసీపీ నేతలు పట్టపగలు అతిరాతకంగా బీసీ నాయకుడిని గొంతుకోసి దారుణంగా హత్య చేశారని, అతని కుమారుడికి ఉద్యోగం ఇవ్వటాన్ని వైసీపీ నాయకులే అడ్డుకోవడం సరికాదని రాష్ట్ర నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ మద్దిరాల గంగాధర్ బుధవారం అన్నారు. గతంలో పిన్నెల్లి సుందరరామిరెడ్డిని మావోయిస్టులు మతమారిస్తే ఆయన కుమారుడికి ఏసీటీవో ఉద్యోగం ఇచ్చిన ఆనాటి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చేసింది ఒప్పయితే, నేడు వైసీపీ నాయకుల చేతిలో మృతి చెందిన తోట చంద్రయ్య కొడుకుక్కి ఉద్యోగం ఇవ్వటం తప్పెలా అవుతుందని ప్రశ్నించారు. వైసీపీ నాయకుల చేతిలో దారుణంగా హత్యకు గురైన చంద్రయ్య కుమారుడికి మాత్రం జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం కూడా రాకుండా అడ్డుకోవడం తగదన్నారు. ఈ విషయంలో బీసీ సామాజికవర్గ సోదరులంతా వైసీపీ వైఖరిని ముక్తకంఠంతో ఖండించాలని కోరారు. వైసీపీ నాయకుల చేతిలో అతి కిరాతకంగా హత్యకు గురైన చంద్రయ్య బిడ్డకు తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఖచ్చితంగా ఉద్యోగం కల్పిస్తుందని చెప్పారు.

హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు మృతి

చిలకలూరిపేట, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): స్థానిక అర్బన్ పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న గోలి వెంకటేశ్వర్లు (54) అనారోగ్యం కారణంగా మృతిచెందారు. ఆయనకు భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. స్థానిక గాంధీపేటలోని ఆయన గృహాన్ని అర్బన్ సీఐ పీ రమేష్, ఎస్ఐలు చెన్నకేశవులు, హజరత్తయ్య, సిబ్బంది సందర్శించి వెంకటేశ్వర్లు భౌతికకాయానికి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. మంగళవారం పోలీసు గౌరవ వందనంతో అంత్యక్రియలు జరిగాయి.

జనసేన నేత రాజా రమేష్‌కు పితృవియోగం

చిలకలూరిపేట, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): చిలకలూరిపేట నియోజకవర్గ జనసేన పార్టీ కన్వీనర్ తోట రాజారమేష్ తండ్రి తోట నాగేశ్వరరావు (82) స్థానిక పురుషోత్తపట్నంలోని వారి స్వగృహంలో బుధవారం మృతిచెందారు. ఆయన భౌతికకాయాన్ని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్, మార్కెట్ యార్డు ఛైర్మన్ షేక్ కరిముల్లా, టీడీపీ నాయకులు నెల్లూరి సదాశివరావు తదితరులు సందర్శించి నివాళులర్పించి, కుటుంబసభ్యులను పరామర్శించారు.

'మాలల రణభేరి'ని విజయవంతం చేయాలి

వినుకొండ టౌన్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): నవంబరు 2వ తేదీన హైదరాబాద్‌లో జరిగే మాలల రణభేరి బహిరంగ సభను జయప్రదం చేయాలని కొమ్మతోటి పౌలు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాలలకు ప్రభుత్వం తీరని అన్యాయం చేస్తున్నదన్నారు. రాష్ట్రంలో ఉన్న మాల జాతికి చెందిన ఎమ్మెల్యేలు ఇటీవల జరిగిన అసెంబ్లీలో మాలలకు జరుగుతున్న అన్యాయంపై నోరు మెదపకపోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు.

ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ దంపతుల పూజలు

చిలకలూరిపేట, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): శరవన్నవరాత్రి సందర్భంగా పట్టణంలోని పలు దేవాలయాలను ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్, ఆయన సతీమణి లలితమ్మ బుధవారం సందర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. చౌత్రా సెంటర్ లోని శ్రీ గంగా పార్వతి సమేత ఉమామహేశ్వరస్వామి వారి దేవస్థానం, పట్టణంలోని గడియారస్తంభం సెంటర్లో జై భవాని భక్త బృందం ఆధ్వర్యంలో జరిగిన వేడుకలలో, శ్రీ వేంకటేశ్వర ఆర్యవైశ్య కల్యాణ మండపంలోని శ్రీపద్మావతి గోదా సమేత కల్యాణ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో జరిగిన కార్యక్రమాల్లో పాల్గొన్నారు.


నరసరావుపేట వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో అమ్మవారికి మహిషాసుర మర్దిని అలంకారం


నరసరావుపేట శ్రీగంగా పార్వతి సమేత భీమలింగేశ్వర స్వామి దేవాలయంలో మహిషాసుర మర్దినిగా పార్వతి అమ్మవారు


శావల్యాపురం: గంటవారిపాలెంలో మహిషాసుర మర్ధిని అలంకరణలో కనకదుర్గమ్మ


బొల్లాపల్లి: రేమిడిచర్ల గంగా గౌరీశంకర దేవాలయంలో మహిషాసుర మర్దిని అలంకారంలో పార్వతి అమ్మవారు


నాదెండ్ల మండలం సాతులూరు గ్రామంలో మహిషాసుర మర్దిని అలంకరణలో అమ్మవారు


వినుకొండలోని బోసుబొమ్మసెంటర్‌లో కన్యకాపరమేశ్వరి దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ దంపతులు

పాపహారిణి..మహిషాసుర మర్దిని

నరసరావుపేట, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): నరసరావుపేటలోని దేవాలయాల్లో దసరా ఉత్సవాలు కన్నుల పండువగా జరుగుతున్నాయి. పాతూరులోని శ్రీ గంగాపార్వతి సమేత భీమలింగేశ్వరస్వామి దేవాలయంలో బుధవారం పార్వతి అమ్మవారికి, శ్రీశృంగేరి శంకరమఠంలో శారదా దేవి అమ్మవారికి చండీ, సత్తెనపల్లి రోడ్డులోని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో అమ్మవారికి మహిషాసుర మర్దిని అలంకారం చేశారు, బాలయ్య నగర్‌లోని శ్రీ కళ్యాణ సుందరేశ్వరస్వామి దేవాలయం, పాతూరు, రామిరెడ్డిపేటలోని చౌడేశ్వరి దేవాలయాలు, నవోదయ నగర్, ప్రధాన రహదారిలోని మహాలక్ష్మీ చెట్ల వద్ద దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు.

● శావల్యాపురం: విజయదశమిని పురస్కరించుకొని శావల్యాపురంలోని నీలంపాటిఅమ్మవారి దేవాలయంలో, మతుకుమల్లిలోని రామాలయంలో, గంటవారిపాలెంలోని లక్ష్మీతిరుపతమ్మ దేవాలయంలో పదో రోజైన బుధవారం కనకదుర్గమ్మను మహిషాసుర మర్దినిగా అలంకరించి భక్తులు పూజలు చేశారు. పూజారులు, కమిటీ సభ్యులు భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. దేవాలయాల్లో భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.

దసరా శుభాలు తీసుకురావాలి: చీఫ్ విప్ జీవీ

వినుకొండ, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ వినుకొండ నియోజకవర్గం, రాష్ట్ర ప్రజలపై మెండుగా ఉండాలన్నదే తన ఆకాంక్ష అని చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. దసరా శరన్నవరాత్రుల సందర్భంగా వినుకొండ పట్టణంలోని బోసు బొమ్మ సెంటర్‌లోని శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు ఆయన సతీమణి, శివశక్తి ఫౌండేషన్ ఛైర్మన్ లీలావతితో కలిసి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో డీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

బొల్లాపల్లి, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వెల్లటూరు, రేమిడిచర్ల, బొల్లాపల్లి, పేరూరుపాడు గ్రామాల్లో దేవీ నవరాత్రుల ఉత్సవాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. రేమిడిచర్ల గంగా గౌరి శంకర్ దేవాలయంలో మహిషాసుర మర్ధిని అలంకారంలో పార్వతి అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. అదేవిధంగా వెల్లటూరు సంతాన వేణుగోపాల స్వామి దేవాలయంలో శిఖాకొల్లి నాగమునీశ్వర దంపతులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం భక్తులకు లాటరీ పద్ధతిలో బహుమతులు అందజేశారు.

మహిషాసుర మర్దినిగా అమ్మవార్లు

నాదెండ్ల అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పలు గ్రామాల్లో అమ్మవారు మహిషాషుర మర్దినిగా భక్తులకు దర్శన మిచ్చారు. మండల కేంద్రమైన నాదెండ్లలో కన్యకా పరమేశ్వరిదేవి, శివాలయం, గణపరం కోదండ రామస్వామి దేవాలయం, శాంతినగర్, సాతులూరులోని శివాలయం, అవిశాయపాలెం గ్రామాల్లో దేవాలయాల్లో మహిషాసురమర్దిని అవతారంలో దర్శన మిచ్చారు.

దుర్గామాతగా అమ్మవారు

నూజెండ్ల, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): నూజెండ్ల, వీ అప్పాపురం, ఐనవోలు, రవ్వవరం శ్రీవెంకటేశ్వర జగన్మాత పీఠం తదితర గ్రామాల్లో బుధవారం అమ్మవారు మహిషాసుర మర్దినిగా పూజలు అందుకున్నారు. భక్తులు ఉదయం నుంచి పెద్ద సంఖ్యలో పూజా కార్యక్రమాలు, కుంకుమార్చనలు, హోమాల్లో పాల్గొన్నారు.

నేడు సింథటిక్ టెన్నిస్ కోర్టు ప్రారంభం


సింథటిక్ టెన్నిస్ కోర్టు

చిలకలూరిపేట, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని సీఆర్ క్లబ్‌లో భారీ వ్యయంతో నూతనంగా నిర్మించిన సింథటిక్ టెన్నిస్ కోర్టు, పికిల్ బాల్ కోర్టును, వాకింగ్ ట్రాక్‌ను దసరా పర్వదినం రోజున ప్రారంభించనున్నారు. ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు గురువారం ఉదయం సింథటిక్ టెన్నిస్ కోర్టుకు ప్రారంభోత్సవం చేస్తారని క్లబ్ కార్యదర్శి పావులూరి శ్రీనివాసరావు బుధవారం తెలిపారు.

నేడు ఈఎన్‌టీ వైద్య శిబిరం

నరసరావుపేట రూరల్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణంలోని గుంటూరు రోడ్డులోని కొండవీడు ఈఎన్‌టీ వైద్యశాలలో నేడు ఉచిత చెవి, ముక్కు, గొంతు వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు కొండవీడు ఈఎన్‌టీ వైద్యశాల వైద్యుడు కంజుల జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. ఈ వైద్యశిబిరాన్ని పల్నాడు జిల్లా ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ వైద్యశిబిరంలో వినికిడి లోపం ఉన్నవారికి ఉచితంగా పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. వినికిడి పరికరాలు అవసరమైన వారికి రాయితీపై పరికరాలు అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వైద్యులు కంజుల జగన్‌మోహన్‌రెడ్డి, కె.వర్షిణి, డి శేఖర్‌రెడ్డి, సుధీర్ చంద్ర, విష్ణురాజ్ ఆర్‌ఫి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొననున్నట్లు తెలిపారు.

పేరూరుపాడులో పింఛన్ల పంపిణీ

బొల్లాపల్లి, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్‌టీఆర్ భరోసా పింఛన్ల కార్యక్రమం మండలంలోని పేరూరుపాడులో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు సూచనల మేరకు మాజీ మండల తెలుగు యువత అధ్యక్షుడు బొప్పూడి శ్రీనివాస్, యూనిట్ ఇన్‌చార్జ్ కాసరగడ్డ హనుమంతరావు, కాట్ల వెంకటేశ్వర్లు, గంగినేని రమణయ్య, రాచపల్లి ఏడుకొండలు పలువురు టీడీపీ నాయకులు పింఛన్ల పంపిణీ చేశారు.



పాల్గొన్న చీఫ్‌విప్ జీవీ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ తదితరులు

యోగా కేంద్రంగా ఆంధ్రప్రదేశ్: చీఫ్ విప్ జీవీ

● ముగిసిన జాతీయ యోగాసన చాంపియన్‌షిప్ పోటీలు

వినుకొండ టౌన్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వ ప్రోత్సాహం, రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో భవిష్యత్‌లో ఆంధ్రప్రదేశ్ ప్రపంచ యోగా కేంద్రంగా నిలుస్తుందని వినుకొండ ఎమ్మెల్యే, చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు తెలిపారు. విజయవాడలోని పీబీ సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రాంగణంలో నిర్వహిస్తున్న ఆరో జాతీయ జూనియర్, సీనియర్-సి యోగాసన చాంపియన్ షిప్ పోటీల ముగింపు వేడుకల్లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పాల్గొన్నారు. సెప్టెంబరు 28 నుంచి అక్టోబరు ఒకటి వరకు 4రోజులపాటు ఈ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుంచి సుమారు 1500 మందికి పైగా క్రీడాకారులు, క్రీడాధికారులు పాల్గొన్నారు. విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. అనంతరం మాట్లాడిన చీఫ్‌విప్ జీవీ మాట్లాడుతూ ప్రపంచానికి భారత్ అందించిన గొప్ప కానుక యోగా అన్నారు. దానిని ఆంధ్రప్రదేశ్‌లో అన్ని విధాలుగా ముందుకు తీసుకుని వెళ్తున్నామన్నారు. ఈ క్రమంలో రాష్ట్ర భవిష్యత్తు తరాలుకూడా ఆరోగ్యం, ఆనందంతో ముందుకు సాగుతారని విశ్వాసం వ్యక్తం చేశారు. విద్యాశాఖమంత్రిగా నారా లోకేశ్ పాఠశాలల్లో యోగాను ప్రవేశ పెడుతున్నారన్నారు.

నిబద్ధతతో పింఛన్ల పంపిణీ

● ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ


పింఛను నగదు అందజేస్తున్న ఎమ్మెల్యే


ఆటో నడుపుతున్న ఎమ్మెల్యే అరవిందబాబు

నరసరావుపేట టౌన్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం నిబద్ధతతో పింఛన్లు పంపిణీ చేస్తోందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. బుధవారం పట్టణంలో తెల్లవారుజాము నుంచే అధికారులు, ప్రజా ప్రతినిధులు ఇంటింటికి తిరిగి వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులకు పింఛన్లు అందజేశారు. పట్టణంలోని 28, 30 వార్డులలోని ఏనుగు బజార్ ప్రాంతంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు పింఛన్లు అందజేశారు.

అండగా 'ఆటో డ్రైవర్ల సేవ'

కూటమి ప్రభుత్వం ఆటో, క్యాబ్, మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్ల కోసం ఆటో డ్రైవర్ల సేవలో పథకం ప్రవేశపెట్టిందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. బుధవారం నరసరావుపేట పట్టణంలో ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల సేవలో పథకం ద్వారా అక్టోబరు 4నుంచి నిధులు జమ చేస్తుందన్నారు. డ్రైవర్లు తమ ఆధార్, ఆర్‌సీ బుక్, డ్రైవింగ్ లైసెన్స్ అప్‌లోడ్ చేసుకోవాలన్నారు. ఆయన వెంట కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడిన ప్రభుత్వం

● కలెక్టర్ కృతికా శుక్లా, ఎమ్మెల్యే అరవిందబాబు


వైద్య సేవలపై ఎమ్మెల్యే, కలెక్టర్ ఆరా


పట్టణంలో పర్యటిస్తున్న కలెక్టర్ కృతికా శుక్లా, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ

నరసరావుపేట టౌన్, నరసరావుపేట లీగల్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది కలెక్టర్ కృతికా శుక్లా, ఎమ్మెల్యే డాక్టర్ అరవిందబాబు అన్నారు. జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు బుధవారం నరసరావుపేట పట్టణంలో సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు ప్రాంతాలను సందర్శించి, ప్రజా సమస్యలను పరిశీలించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పర్యటనలో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారు. అక్కడ రోగులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో వైద్య సేవలు, సౌకర్యాలను పరిశీలించి, అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పట్టణంలో డాక్టర్ కోడెల శివప్రసాదారావు స్టేడియం వద్ద ఉన్న అన్న క్యాంటీన్‌ను కలెక్టర్ కృతికా శుక్లా సందర్శించారు. క్యాంటీన్‌లో ఆహార నాణ్యత, పారిశుధ్యం, సేవలను పరిశీలించి, పలు సూచనలు చేశారు. అనంతరం స్టేడియం ప్రాంతంలో అభివృద్ధి పనులను పరిశీలించారు. స్టేడియంలో వాకింగ్ ట్రాక్, రన్నింగ్ ట్రాక్‌లతో పాటూ మరిన్ని ఆటలు ఆడేందుకు నిర్మాణాలు చేపట్టాలని శాప్ అధికారులను ఆదేశించారు. షాలెంనగర్ డ్రెయినేజీ వ్యవస్థను కలెక్టర్, ఎమ్మెల్యే పరిశీలించారు. డ్రెయిన్లలో పూడిక తొలగించి, కాలువలను శుభ్రం చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అలాగే నగరంలో పారిశుధ్య పరిస్థితులను మెరుగుపరచాలని మున్సిపల్ కమిషనర్‌కు సూచించారు. పర్యటన సందర్భంగా కలెక్టర్ కృతిక శుక్లా నూతన జీఎస్‌టీ రెండు శ్లాబ్‌ల విధానం గురించి ప్రజలకు వివరించారు. కలెక్టర్, ఎమ్మెల్యే షాలెంనగర్, బాపనయ్య 11వ వార్డు సచివాలయం, ఏరియా ఆసుపత్రి ప్రాంతాలను కూడా సందర్శించారు. ఎమ్మెల్యే విజ్ఞప్తి మేరకు క్లాక్ టవర్ వద్దనున్న ఏరియా ఆసుపత్రిని నూతన భవనానికి తరలించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఖాళీగా ఉన్న రేడియాలజిస్ట్ పోస్టుపై ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఛైర్‌పర్సన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, ఆర్డీవో మధులత, డీఎంహెచ్‌వో రవి, డీసీహెచ్ఎస్ ప్రసూన దేవి తదితరులు పాల్గొన్నారు.

సొసైటీ కేంద్రం మార్పు తగదు

● డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి

నరసరావుపేట రూరల్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): రొంపిచెర్ల మండలం బుచ్చిబాపనపాలెం సొసైటీ కేంద్రాన్ని గోగులపాడుకు మార్చడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని వైసీపీ కార్యనిర్వాహక అధ్యక్షుడు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. రొంపిచర్ల మండలం బుచ్చిబాపనపాలెం సొసైటీలో రామిరెడ్డిపాలెం, ఆరేపల్లి, గోగులపాడు, బుచ్చిబాపన పాలెం గ్రామాలు ఉన్నాయని, గత 30 నుంచి 35 సంవత్సరాలుగా బుచ్చిబాపనపాలెం కేంద్రంగా ఈ సొసైటీ నడుస్తోందని, ప్రస్తుతం నూతనంగా నియమితులైన అధ్యక్షుడు బాధ్యతలు తీసుకున్నాక బుచ్చిపాపనపాలెం సొసైటీని గోగులపాడు గ్రామానికి మార్చాలని సొసైటీ సెక్రెటరీ మీద తీవ్రంగా ఒత్తిడి చేసి, కంప్యూటర్లను గోగులపాడుకు తీసుకు వెళ్లేందుకు యత్నిస్తున్నారన్నారు. దీనిని అడ్డుకోవాలని బుధవారం కలెక్టర్ కృతికా శుక్లాకు వినతిపత్రం అందించారు. సొసైటీని మార్చకుండా బుచ్చిబాపనపాలెంలోనే ఉంచాలని డీఆర్వో, సొసైటీ సీఈవోని కూడా కలిసి వినతిపత్రం అందజేయనున్నట్లు తెలిపారు.

గల్లంతైన విద్యార్థి మృతదేహం లభ్యం

యడ్లపాడు, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): కొండవీడు రిజర్వు ఫారెస్ట్ పరిధిలో చౌడవరం గ్రామ శివారున ఉన్న క్వారీ గుంతలో ఈతకు వెళ్లి గల్లంతయిన విద్యార్థి మృతదేహాన్ని పోలీసులు వెలికి తీశారు. రాత్రి 10గంటల సమయంలో క్వారీ గుంత అడుగు భాగంలో రాళ్ళ మధ్యన ఇరుక్కున్న మృతదేహాన్ని బయటకు తీశారు. గుంటూరు రూరల్ మండలం దాసరిపాలేనికి చెందిన షేక్ మస్తాన్ కుమారుడు షేక్ మాబు(15) ప్రత్తిపాడు మండలం యనమదల జడ్పీ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నాడు. మంగళవారం మధ్యాహ్నం స్నేహితులతో కలసి క్వారీ గుంత వద్ద ఈతకు దిగి నీటిలో మునిగిపోయాడు. రాత్రి జనరేటర్ సాయంతో లైట్లు ఏర్పాటు చేసి.. కానిస్టేబుల్ ఎన్. ప్రవీణ్‌బాబు తాడు సాయంతో క్వారీ గుంతలోకి దిగి బాలుడి మృతదేహాన్ని ఒడ్డుకు తీసుకువచ్చారు. చిలకలూరిపేట రూరల్ సీఐ సుబ్బనాయుడు బాలుడి మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం బంధువులకు అప్పగించారు.

సీనియర్ సిటిజన్ల హక్కులపై అవగాహన

నరసరావుపేట లీగల్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ సీనియర్ సిటిజన్ల దినోత్సవం సందర్భంగా బుధవారం పట్టణంలోని రాఘవేంద్ర వృద్ధాశ్రమంలో సీనియర్ సిటిజన్ల హక్కులు, సంక్షేమ పథకాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. స్థానిక మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్ 13వ అదనపు జిల్లా న్యాయ అధికారి డాక్టర్ నేతి సత్యశ్రీ పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ సీనియర్ సిటిజన్లు ఆస్తిపరమైన వివాదాలు, కుటుంబ వివాదాలకు ఉచితంగా న్యాయ సహాయం పొందే సౌకర్యం ఉందన్నారు. సీనియర్ సిటిజన్ ట్రిబ్యునల్ పనితీరు గురించి వివరించారు. వృద్ధాశ్రమంలోని సీనియర్ సిటిజన్లకు అందిస్తున్న సేవలు, వైద్య సౌకర్యం అంశాలను తనిఖీ చేశారు. వారికి పండ్లు పంపిణీ చేశారు. ఎస్ఐ అరుణ, న్యాయవాదులు బ్లెస్సీ, రవి, సంస్థ నిర్వాహకురాలు కృష్ణకుమారి పాల్గొన్నారు.

సమాజ భాగస్వామ్యంతోనే..

పేదరిక నిర్మూలన: చీఫ్ విప్ జీవీ


దుస్తులు అందజేస్తున్న జీవీ దంపతులు

నూజెండ్ల, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి) : పేదరిక నిర్మూలన కేవలం ప్రభుత్వ పథకాల ద్వారానే కాకుండా సామాజిక భాగస్వామ్యంతో సాధ్యమవుతుందని చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. బుధవారం కమ్మవారిపాలెం ఎస్టీ కాలనీ పీ-4 కార్యక్రమంలో భాగంగా దత్తత తీసుకున్న 60 కుటుంబాల సభ్యులకు జీవీ ఆంజనేయులు, లీలావతి దంపతులు దుస్తులు అందజేశారు. బంగారు కుటుంబ సభ్యులు దసరా పండుగను సంతోషంగా చేసుకునేలా వారి కుటుంబాలకు లీలా అంజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వారికి అవసరమైన సహాయ సహకారాలు అందజేస్తున్నామన్నారు. తహసీల్దార్ జీ రమేష్‌కుమార్, ఎంపీడీవో పీ ఉమాదేవి, వినుకొండ మార్కెట్ యార్డు ఛైర్మన్ మీసాల మురళీకృష్ణ యాదవ్, డీఎల్‌డీఏ మాజీ ఛైర్మన్ వెంకటరావు, మండల పార్టీ అధ్యక్షుడు గంగినేని రాధాకృష్ణమూర్తి, ఐటీడీపీ రాష్ట్ర కార్యవర్గ సెక్రెటరీ నరేష్ పాల్గొన్నారు.

ఆరో రోజుకు పీహెచ్‌సీ వైద్యుల సమ్మె

● అత్యవసర సర్వీసుల నిలిపివేత



ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యులు

నరసరావుపేట లీగల్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ పీహెచ్‌సీ వైద్యులు చేస్తున్న సమ్మె బుధవారం ఆరో రోజుకు చేరింది. డీఎంహెచ్‌వో కార్యాలయం ఎదుట వైద్యులు సమ్మె చేస్తున్నారు. బుధవారం డీఎంహెచ్‌వో కార్యాలయం వద్ద నుంచి గడియార స్తంభం వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ రాధాకృష్ణన్, ఏపీపీఎస్సీడీఏ జిల్లా వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ మమత ప్రియ, కార్యదర్శి డాక్టర్ మురళీకృష్ణ, డాక్టర్ రాధాకృష్ణన్ తదితరులు పాల్గొన్నారు

ప్రజలకు ఎమ్మెల్యే విజయదశమి శుభాకాంక్షలు


ఎమ్మెల్యే అరవిందబాబు

నరసరావుపేట టౌన్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు నియోజకవర్గ ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు బుధవారం తెలియజేశారు. దసరా పండుగ అందరి జీవితాలలో సుఖసంతోషాలు, విజయం చేకూర్చాలని ఆకాంక్షించారు.